క్లుప్తంగా

గర్భిణుల సేవలపై ఆశా కార్యకర్తలకు అవగాహన

వెలగలేరు(జి.కొండూరు): మండలంలోని వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అందించాల్సిన సేవలపై మంగళవారం ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు జరిగింది. పీహెచ్‌సీ వైద్యురాలు మాధురి అధ్యక్షతన జరిగిన సదస్సులో కేంద్ర మంత్రిత్వ, కుటుంబ ఆరోగ్యశాఖ ప్రతినిధి సంపత్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలింతలు, గర్భిణులకు కిల్‌కారీ, మొబైల్ వాహన సేవలపై ముఖాముఖి చర్చించారు. మొబైల్ అకాడమీ ద్వారా శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలు కిల్‌కారీ సేవలు అందించడం ద్వారా జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచడం అభినందనీయమన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ప్రతినిధి లంక రాజు, అధికారులు గోపాలకృష్ణ, కెఎల్ లిడియా, ప్రభాకరరెడ్డి, హరీష్‌ఖాన్ శర్మ, డాక్టర్ రవికాంత్‌తదితరులు పాల్గొన్నారు.

మీరా కాలనీలో వీధిలైట్లు ప్రారంభం



కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేతనకొండ మీరా కాలనీలో ఏర్పాటు చేసిన వీధి లైట్లను ఎంపీపీ పాలడుగు జోత్స్న మంగళవారం ప్రారంభించారు. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్న వీధిలైట్లు లేకపోవడంతో కొద్ది రోజుల క్రితం వీధి లైట్ల ఏర్పాటుకు ఎంపీపీ శంకుస్థాపన చేశారు. వెంటనే అధికారులు వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నళినీ ఆశాలత, పాలడుగు దుర్గాప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యుడు పఠాన్ నాగులు, కార్యదర్శి సరోజ బాయి, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ సయ్యద్ జానీ, పయ్యావుల రాము పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువతో అదనపు ఆదాయం



తిరువూరురూరల్: జగనన్న పాలవెల్లువతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తిరువూరు మండల వెలుగు ఏపీఎం గురవయ్య సూచించారు. మండలంలోని కోకిలంపాడు, మల్లేల గ్రామాల్లో మంగళవారం జగనన్న పాల వెల్లువ కార్యక్రమంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం వ్యవసాయాధారిత కుటుంబాలకు ప్రయోజనం కల్పించేందుకే పాలవెల్లువ ప్రవేశపెట్టిందని తెలిపారు. పశు వైద్యాధికారి శ్వేత, మల్లేల సచివాలయ కార్యదర్శి అంజనాదేవి, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

డిజిటల్ విద్యా బోధనపై టీచర్లకు శిక్షణ



ఇబ్రహీంపట్నం: డిజిటల్ విద్యా బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు మండలంలోని కేతనకొండ ఆర్కే, జూపూడి నిమ్రా ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే శిక్షణలో ఇబ్రహీంపట్నం, నందిగామ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానల్(ఐఎఫ్పీ) డిజిటల్ తరగతులపై కళాశాలల అధ్యాపకులు శిక్షణ ఇచ్చారు. నాడు – నేడు మొదటి విడత పూర్తయిన పాఠశాలలకు స్మార్ట్ టీవీలు, ట్యాబ్‌లు, ఐఎఫ్పీ సాంకేతిక పరికరాలు అందజేశారు. కోర్స్ డైరెక్టర్లుగా ఎంఈవోలు సీహెచ్ పుష్పలత, శ్యామ్ బాబు, నరసింహరావు వ్యవహరించారు. యాక్టీవ్ సపోర్టీవ్ టీచర్‌గా ఇర్ఫాన్ పఠాన్, కృపావతి, డి.నాగేశ్వరావు, నరేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా రేగళ్ల రఘునాథరెడ్డి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి ఇండస్ట్రియల్ పార్క్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా రేగళ్ల రఘునాథరెడ్డి ఎంపికయ్యారు. ఐడీఏలో మంగళవారం జరిగిన లయన్స్ క్లబ్ సభ్యుల ఎన్నికలో ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్న రేగళ్లను తిరిగి ఎన్నుకున్నారు. కార్యదర్శి అవంతి సురేష్, కోశాధికారి షేక్ జాకీర్ హుస్సేన్‌తో పాటు మరో ఆరుగురిని జిల్లా చైర్ పర్సన్లుగా ఎంపిక చేశారు. క్లబ్ ద్వారా ఇప్పటి వరకు అందించిన సేవలపై చర్చించారు. సభ్యుల అందరి సహకారం ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అందజేస్తామని అధ్యక్షుడు రేగళ్ల తెలిపారు. నూతన సభ్యులను అభినందించారు.

అర్హులందరికీ పథకాలు అందించేందుకే 'జగనన్న సురక్ష'

- ఎమ్మెల్యేలు రక్షణనిధి, మేకా ప్రతాప్
- లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల అందజేత



సూరేపల్లిలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్



గుంటుపల్లిలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు

పుట్రేల(విస్సన్నపేట): అర్హులందరికీ పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని పుట్రేల సచివాలయం -1, కొండపర్వ సచివాలయాల వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 11 రకాల సత్వర సేవలను అందిస్తున్నామన్నారు. అనంతరం పుట్రేలలో 770, కొండపర్వలో 455 మందికి సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ కారుమంచి స్వాతి, కెడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, నాయకులు అనుమోలు శివబాజీ, దోర్నాల దామోదరరెడ్డి, బి.సూర్యనారాయణరెడ్డి, నాగమల్లేశ్వరి, నాగేశ్వరరావు, అంజిరెడ్డి, రమేష్‌బాబు, చంద్రశేఖరరావు, మండల ప్రత్యేకాధికారి నాగరాజు, ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు

ముసునూరు: కుల, మత, వర్ణ, వర్గ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. జగనన్న సురక్ష మండల ప్రత్యేకాధికారి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దాసరి సుధ అధ్యక్షతన మంగళవారం సూరేపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమ గ్రామ శిబిరం నిర్వహించారు. 1,146 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న సురక్ష పథకంలో గంటల వ్యవధిలో ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందడం గొప్ప కార్యక్రమమన్నారు. అనంతరం అధికారులతో కలిసి కొబ్బరి మొక్కలు నాటారు. ఎంపీపీ ఆర్.కృష్ణ కుమారి, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, జెడ్పీటీసీ డా.వరికూటి ప్రతాప్, ఎంపీటీసీ పుచ్చకాయల వెంకటేశ్వరరావు, సర్పంచ్ వెల్ది ఉమామహేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ జి.రాణి, అన్ని శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చాట్రాయి: అర్హులందరికీ పథకాలు అందించాలన్న ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. చనుబండ సచివాలయం -1లో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో 332 మందికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ దార్ల సోనీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జి, నాయకులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, కారంగుల వాసు, జల్లేపల్లి పరమేశ్వరావు, వంకిణి వెంకటేశ్వరావు, వనమా వాసు విస్సంపల్లి రామకృష్ణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తిరువూరు: స్థానిక రాజుపేట 2వ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి పాల్గొని 55 మందికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, నగర పంచాయతీ కమిషనర్ అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

తిరువూరురూరల్: మండలంలోని కాకర్లలో ఎంపీపీ గద్దల భారతి 470 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. గ్రామ సర్పంచ్ తాళ్లూరి రాధారుక్మిణి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ తాళ్లూరి నవీన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు బేబీ దివ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని చౌటపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో 600 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, తహసీల్దార్ సురేష్‌బాబు, సర్పంచ్ రాజేశ్వరి పాల్గొన్నారు.

వెల్లటూరు(జి.కొండూరు): గడప వద్దకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ తెలిపారు. జి.కొండూరు మండలం వెల్లటూరు, కవులూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందించారు. ఎంపీడీవో అనూరాధ, తహసీల్దార్ ఆర్‌వీవీ రోహిణీ దేవి, కాజా బ్రహ్మయ్య, సర్పంచ్‌లు కొండ మరియమ్మ, వేల్పూరి సుజానమ్మ, అభిగ్నదో, పంచాయతీల కార్యదర్శులు బసవలింగేశ్వరరావు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రాయనపాడు(విజయవాడరూరల్): జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు సత్వరమే సేవలందుతున్నాయని వైస్ ఎంపీపీ వేమూరి సురేష్ అన్నారు. రాయనపాడు గ్రామంలో ప్రజల నుంచి 102 దరఖాస్తులు రాగా వాటిలో 94 సర్వీసుల సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందచేశారు. సర్పంచ్ కాటంనేని కళ్యాణి, ఎంపీటీసీ సభ్యురాలు అంగిరేకుల రమాదేవి, నాయకులు గేరా సుమన్, కాటంనేని పూర్ణచంద్రరావు, ప్రత్యేక అధికారి ఎండీ సలీమ్, ఈవోఆర్డీ ఇన్‌చార్జి శేషగిరిరావు, గ్రామ కార్యదర్శి స్వరూప, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం):జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు జరుగుతుందని డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గుంటుపల్లి అర్హులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో రామకృష్ణ నాయక్, సర్పంచ్ భుక్యా కవిత, గ్రామ కార్యదర్శి మునేశ్వరావు పాల్గొన్నారు. కొండపల్లి సచివాలయం-2 పరిధిలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్‌లు గుంజాశ్రీనివాస్, నాగరాజకుమారి, దుర్గా భవానీ, జానీపాషా, ఇబ్రహీంపట్నం-2లో పీఏసీఎస్ చైర్మన్ మునగాల సాంబశివారెడ్డి, లంకే అంకమోహనరావు, జిల్లా నాయకులు ఎస్.శివశంకరరావు, ఎస్.ప్రసన్నబోసు సర్టిఫికెట్లను అందించారు. మూలపాడులో జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ చింతల భూలక్ష్మీ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం సచివాలయం-2, అన్నేరావుపేట సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. సర్పంచ్ మల్లాది రాణీ, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, శెట్టిపల్లి మాధవీలత, నాయకులు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, బత్తుల శ్రీనివాసరెడ్డి, మైలమాల కాంతారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో విష్ణుప్రసాద్, తహసీల్దార్ పాల్, వలంటీర్లు పాల్గొన్నారు.

గంపలగూడెం: గంపలగూడెం-2 సచివాలయం పరిధిలో 927 దరఖాస్తులను పరిష్కరించినట్లు మండల ప్రత్యేక అధికారి నాగరాజు తెలిపారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఈవోపీఅర్డీ బాబురావు, ఈవో జి.శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కోట పుల్లమ్మ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కొత్తగూడెం నరసింహారావు, అల్లు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. గోసవీడు సచివాలయం పరిధిలో 523 దరఖాస్తులు రాగా పరిశీలించి పరిష్కరించినట్లు ఎంపీడీవో వై.పిచ్చిరెడ్డి తెలిపారు. ఎస్ఐ రాంబాబు, సర్పంచ్ ప్రశాంత్, ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి పాల్గొన్నారు.

ఏ.కొండూరు: చీమలపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ భూక్యా గనియా పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే అందిస్తామని తెలిపారు. ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ రాధిక, సర్పంచ్ మోర్ల లక్ష్మి, ఎంపీటీసీ కోలా నాగమణి, నాయకులు కాలసాని చెన్నారావు, గుర్రాల వెంకట్రావు, బెజవాడ నాగకృష్ణ, మోర్ల సాంబయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



కాకర్లలో సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ భారతి తదితరులు



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న దేశిరెడ్డి తదితరులు



వెల్లటూరులో సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, అధికారులు

గడప ముంగిటకే ప్రభుత్వ సేవలు



చంద్రాల(మైలవరం): గడప ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు తెలిపారు. మైలవరం మండలం చంద్రాల గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ జే.జ్యోతి ఆధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. 1,110 సర్టిఫికెట్లను పంపిణీ చేశామని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు



పుస్తకాలు అందజేస్తున్న రుక్మాంగదయ్య, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

మైలవరం: విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం.రుక్మాంగదయ్య తెలిపారు. మైలవరం శ్రీలీలావతి గిరిజన పాఠశాలలో గిరిజన విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, కాపీ రైటింగ్ నోట్సులు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫాం, టై, బ్యాడ్జ్, బెల్ట్‌లను మంగళవారం అందజేశారు. రుక్మాంగదయ్య మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం, ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. ఏ వ్యక్తి అయినా సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాన్ని పొందడానికి విద్యే మూలాధారమని చెప్పారు. ఇటీవల పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకుల, నవోదయ విద్యాలయాలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఇష్టపడి, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కేశవ తండా సర్పంచ్ పెదబాలు, ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ, కార్యదర్శి జంజనం రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా



వీఎం రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, నాయకులు

నూజివీడు: దివంగత వంగవీటి మోహన రంగా ప్రాణం ఉన్నంత వరకు పేదల కోసం పాటుపడి పేదల పెన్నిధిగా పేరు తెచ్చుకున్న గొప్ప నాయకుడని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. రంగా 76వ జయంత్యుత్సవాలను పెద్ద గాంధీబొమ్మ సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రతాప్ అప్పారావు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రంగా విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రామిశెట్టి మురళీకృష్ణ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మలిశెట్టి బాబీ, రావి నాగేశ్వరరావు, కొండూరు భాస్కర వెంకట రంగారావు, యర్రంశెట్టి రవితేజ, మెట్లపల్లి భాస్కర్, కోటగిరి పూర్ణిమ, బొబ్బిలి సాయిబాబు, మేకల అనిల్, రంజిత్‌రెడ్డి, రామగిరి రంగబాబు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలంలో వీఎం రంగా జయంతి వేడుకలను మంగళవారం రాత్రి రంగా అభిమానులు ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కూనపరాజుపర్వలోని రంగా యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు.

చిరస్మరణీయుడు వంగవీటి మోహన రంగా

మైలవరం: పేదల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన పోరాటయోధుడు వంగవీటి మోహన రంగా చిరస్మరణీయుడు అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి మోహనరంగా జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే వసంత రంగా చేసిన సేవలను, త్యాగాన్ని స్మరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మైలవరంలోని మదర్ థెరీసా విగ్రహం వద్ద రంగా జయంతిని కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. పేదలకు అల్పాహారం అందజేశారు. చంద్రగూడెంలో రంగా విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. రంగా సేవలను కొనియాడారు.

తిరువూరులో రంగా జయంతి

తిరువూరు: దివంగత వంగవీటి మోహనరంగా జయంతిని మంగళవారం తిరువూరులో నిర్వహించారు. తిరువూరు మండల కాపు సంఘం ఆధ్వర్యంలో రేగుచెట్టు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో రంగా విగ్రహానికి ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాజీ ఎంపీపీ మృతికి సంతాపం



విస్సన్నపేట: స్థానిక శ్రీశ్రీ కళాశాల సమీపంలో సోమవారం రాత్రి ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీ కొన్న ఘటనలో బైక్ నడుపుతున్న విస్సన్నపేట మాజీ ఎంపీపీ మాగంటి కృష్ణమోహన్‌కు(65) విజయవాడలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మాజీ ఎంపీపీ కొండపర్వ రోడ్డు వైపు నుంచి వస్తూ తన పాత నివాసం వద్ద మలుపు తిరిగే క్రమంలో నూజివీడు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయమైంది. స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ సలహా మేరకు విజయవాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మాజీ ఎంపీపీ పార్థివదేహానికి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు ఉన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



విస్సన్నపేట: స్థానిక సచివాలయం -2 పరిధిలో కారంగుల కన్నమ్మ మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో వలంటీర్ చంద్రిక మంగళవారం తన సొంత ఖర్చులతో ఆస్పత్రికి వెళ్లి పింఛను అందజేశారు. కన్నమ్మ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు వలంటీర్‌కు అభినందనలు తెలిపారు.

మన్యంవీరుడు అల్లూరికి ఘన నివాళులు



ముసునూరులో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

మైలవరం: దేశ స్వాతంత్ర్యం కోసం మన్యం వీరుడు, విప్లవ కెరటం అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం చిరస్మరణీయమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరి సేవలను కొనియాడారు. మైలవరంలోని 6వ వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.గోపాల్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతిని పురస్కరించుకుని పింగళి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముసునూరులో నివాళి..

ముసునూరు: ధైర్య సాహసాలతో బ్రిటిష్ పాలకులకు ముచ్చెమటలు పట్టించిన తెలుగు తేజం అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలే మనకు ఆదర్శం కావాలని గ్రామ పంచాయతీ సీనియర్ కార్యదర్శి ఆరేపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ సహాయకుడు సగ్గుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి 126వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరులో నివాళి

తిరువూరు: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని తిరువూరులో మంగళవారం నిర్వహించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో అల్లూరి చిత్రపటానికి గ్రంథాలయాధికారి పద్మావతి, పాఠకులు నివాళులర్పించారు. పలువురు విద్యార్థులు అల్లూరి ఏకపాత్రాభినయంతో అలరించారు. సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అల్లూరి జయంతిని నిర్వహించారు.

పెనుగొలనులో జయంతి

పెనుగొలను(గంపలగూడెం): మండల పరిధిలోని పెనుగొలనులో షిర్డీ సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. అల్లూరి సేవలను విశ్రాంత ఎంఈఓ శేషిరెడ్డి కొనియాడారు. గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, మూడు ప్రాథమిక పాఠశాలల్లో 116 విద్యార్థులకు టవల్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు



నూజివీడులో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

నూజివీడు: రాష్ట్రంలోని అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని 30, 29 వార్డుల్లో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందిన పథకాల వివరాలను, పొందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లోనూ ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వ పాలనను ప్రజల గడప వద్దకే తీసుకెళ్లిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, కౌన్సిలర్లు నడకుదురు గిరీష్, జూట్రు మేరీరాణి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, నాయకులు రంజిత్‌రెడ్డి, ముల్లంగి జమలయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయాలి



అక్కిరెడ్డిగూడెంలో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

ముసునూరు: జగనన్న సురక్ష కార్యక్రమ గ్రామ శిబిరాన్ని విజయవంతం చేయాలని జగనన్న సురక్ష మండల ప్రత్యేకాధికారి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. అక్కిరెడ్డిగూడెంలో బుధవారం నిర్వహించనున్న జగనన్న సురక్ష శిబిరం ఏర్పాట్లను అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించి, కార్యక్రమ నిర్వహణకు సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్ల సంసిద్ధతపై సమీక్షించారు. ముందుగా గ్రామానికి కేటాయించిన ప్రత్యేకాధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో ముఖాముఖిగా మాట్లాడి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీటీసీ పుచ్చకాయల వెంకటేశ్వరరావు, సర్పంచ్ పులిబళ్ల లక్ష్మి సత్యనారాయణ, బర్మా సీతారామయ్య, మాదల బేబి సుజాత, ఎంపీడీవో జి.రాణి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, సచివాలయ కార్యదర్శి విద్యాధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు చిత్తపూరులో జగనన్న సురక్ష..

చాట్రాయి: మండలంలోని చనుబండ గ్రామంలోని సచివాలయం – 1లో బుధవారం ఉదయం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి నెహ్రూబాబు తెలిపారు. ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారన్నారు.

డెంగీ నివారణపై అవగాహన అవసరం



చాట్రాయి: డెంగీ నివారణపై ప్రజలకు అవగాహన అవసరమని నూజివీడు సబ్ యూనిట్ అధికారి యలమంద తెలిపారు. చాట్రాయిలో డెంగీ నివారణపై మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యాధికారి విజయలక్ష్మి, వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, ఏఎస్ఎంలు పాల్గొన్నారు.

ఈవోపీఆర్డీ బాబూరావుకు నాటా బహుమతి

తిరువూరు: గంపలగూడెం మండల పంచాయతీల విస్తరణాధికారి దాకరపు బాబూరావు రాసిన కవిత ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ కవితల పోటీల్లో ప్రథమ బహుమతి సాధించింది. ×వర్షం జీవురించిన వయసు చిత్రం× కవితను ఉత్తమ కవితగా ఎంపికచేసి నగదు బహుమతిగా 100 డాలర్ల నగదును నాటా అందజేస్తుందని బాబూరావు తెలిపారు. ఆయనను పలువురు అభినందించారు.